సావిత్రమ్మ డిగ్రీ కళాశాలకు 'ఏ' గ్రేడ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నాక్‌బృందం సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలను ఏప్రిల్ 25, 26వ తేదీల్లో సదర్శించింది. సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాల్లో సందర్శించిన నాక్ బృందం భోధన పద్ధతులు, కళాశాల వసతులపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఏగ్రేడ్‌ను ఇచ్చారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల్లో ఏగ్రేడ్ సాధించిన తొలి మహిళా డిగ్రీ కళాశాలగా సావిత్రమ్మ డిగ్రీ కళాశాల నిలిచింది. తమ కళాశాల ప్రొపేసర్ల సమిష్టికృషి ఫలితంగా ఏగ్రేడ్ సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర తెలిపారు.

హర్షం వ్యక్తం చేస్తున్న కళాశాల బృందం

జగనన్న హౌసింగ్ కాలనీలలో..

మౌలిక సదుపాయాలపై దృష్టి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల మూడోవారంలో జరగనున్న సామూహిక గృహప్రవేశాలకు సిద్ధమవుతున్న గృహాలకు సంబంధించిన బిల్లులు ఈనెల 10వ తేదీ లోపు అప్లోడ్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మే 10 తర్వాత బిల్లులు అప్లోడ్ చేయరాదని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుతో కలిసి పేదలందరికీ ఇల్లు కార్యక్రమం పురోగతిపై హౌసింగ్ పీడీ పద్మనాభం, గృహ నిర్మాణశాఖ డీఈలు, ఎంపీడీఓలు, ఏఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు చేపట్టిన పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఈనెల మూడోవారం జరగనున్న సామూహిక గృహప్రవేశాలకు సంబంధించి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలని, మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసి గహ ప్రవేశాలు చేసేందుకు సిద్ధం కావాలని తెలిపారు. ఇందులో ప్రధానంగా సామూహిక గహప్రవేశాలకు సిద్ధమైన గహాలకు సంబంధించిన బిల్లులు ఈనెల 10వ తేదీ లోపు అప్‌లోడ్ చేయాలని, మే10వ తేదీ తరువాత అప్‌లోడ్ చేయరాదని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు పూర్తైన గహాలకు విద్యుత్, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్ఎల్‌స్థాయిలో ఉన్న గహాల నిర్మాణాలన్ని పూర్తికావాలని, ఇంతవరకు మొదలుకాని గహాల నిర్మాణ పనులను ప్రారంభించేలా లబ్ధిదారుల్లో అవగాహన తెచ్చి ప్రారంభించాలని అన్నారు. ప్రతి మండలానికి మంజూరైన ఇళ్ళల్లో ఇంత వరకు నిర్మాణపు పనులు ప్రారంభం కాని ఇళ్ళ నిర్మాణపనులు ప్రారంభించాలని, ఈనెల 30వ తేదీ నాటికి మంజూరైన ప్రతి ఇల్లు గ్రౌడింగ్ అయ్యేలా చూడాలన్నారు. ఈ అంశంపై హౌసింగ్, ఎంపిడిఓలు దృష్టి సారించాలన్నారు. గృహ నిర్మాణపురోగతిలో వెనుకబడిన మండలాలకు ప్రత్యేక అధికారులను నియామకం చేయడం జరుగుతుందని, ఆ మండలపరిధిలో ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో పురోగతి సాధించేలా తగు చర్యలు చేపట్టాలని ఈ విషయంలో హౌసింగ్, ఎంపిడిఓలు సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. జగనన్న హౌసింగ్ కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు సంబంధితశాఖల సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. మునిసిపాలిటీలు, మండలాలు వారీగా కేటాయించిన లక్ష్యం సాధించిన ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు.

జగనన్న గృహ నిర్మాణాలపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

నిషేధాన్ని అధిగమిస్తే కఠిన చర్యలు

పోలీస్, రెవెన్యూశాఖల సమన్వయంతో మామిడి గోదాములపై నిఘా : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రాష్ట్ర ప్రభుత్వం మామిడిపండ్ల పక్వానికి ట్రేడర్లు వినియోగిస్తున్న క్యాల్షియం కార్బైడ్‌పై నిషేధం విధించిందని, ఈ అంశాన్ని ట్రేడర్లు అధిగమిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుతో కలసి మామిడి సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కాల్షియమ్ కార్బైడ్ నిషేధానికి సంబంధించి రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు ఉన్న నేపథ్యంలో జిల్లాలో చిత్తూరు, బంగారుపాళ్యం మార్కెట్ ట్రేడర్లతో ముందస్తుగా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మామిడిపండ్లు పక్వానికి రావడానికి వినియోగిస్తున్న కాల్షియం కార్బైడ్‌పై నిషేధం విధించిందని, దీనిని దష్టిలో ఉంచుకుని జిల్లాలో మామిడి మార్కెట్లు, గోడౌన్‌లు నిర్వహిస్తున్న ట్రేడర్లు ఈఆజ్ఞలను అమలు చేయాలని తెలిపారు. పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో గోడౌన్‌లను పర్యవేక్షణ చేసి నిఘా ఉంచడం జరుగుతుందని, ఈవిషయంలో కఠినచర్యలు తప్పవని తెలిపారు. ఆజ్ఞలను అతిక్రమించిన వారి గోడౌన్‌లను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈవిషయాన్ని ట్రేడర్లు గమనించాలని సూచించారు. చిత్తూరు మామిడి పండ్ల మార్కెట్‌యార్డ్ లోపలకి వర్షం కారణంగా నీరు ఎక్కువగా రావడంతో మామిడి పండ్లు చెడిపోవడం జరుగుతోందని, ఈ సమస్యను పరిష్కరించాలని ట్రేడర్లు కలెక్టర్‌ల దష్టికి తీసుకుని రాగా మునిసిపల్ కమీషనర్‌తో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఉద్యానశాఖ డిడి మధుసూదన్ రెడ్డి, మార్కెటింగ్ ఏడి పరమేశ్వరన్, స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ ఇందుమతి, డిపిఓ లక్ష్మి, జిల్లా రవాణాశాఖ అధికారి నిరంజన్‌రెడ్డి, బంగారుపాళ్యం సెక్రటరీ రమణ, ఏడీలు చిత్తూరు, బంగారుపాళ్యం మార్కెట్ ట్రేడర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు, పోలీసులు, రెవెన్యూ శాఖలతో మాట్లాడుతున్నకలెక్టర్

లోక్ అదాలత్‌తో

రెవెన్యూ సమస్యలు పరిష్కారం : జెసి

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 13న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో తహశీల్దార్లు సత్వర చర్యలు తీసుకొని రెవెన్యూకు సంబంధించిన కేసులను పరిష్కరించేందుకు తగినచర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి డాక్టర్ ఐ. కరుణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశంహాల్ నందు డిఆర్ఓ యన్.రాజశేఖర్, చిత్తూరు, పలమనేరు ఆర్డీఓలు రేణుక, శివయ్యలతో కలసి ఈనెల 13 నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో భూ సమస్యల పరిష్కరానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రెవెన్యూకు సంబంధించి భూసమస్యల కేసులను పరిస్కారించుటకు తహశీల్దార్లు సత్వర చర్యలు తీసుకోవలని ఎక్కువ కేసులు పరిష్కరించేటా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిత్తూరు జిల్లాలో వివిధ మండలాల్లో రెవెన్యూ, భూసమస్యలకు సంబంధించి 365 కేసులు కోర్టులో ఉన్నాయన్నారు. మండల పరిధిలో ఉన్న భూసమస్యల కేసులకు సంబంధించి పిటిసినర్లతో తహశీల్దార్లు మాట్లాడి వారికి అవగాహన కలిగించాలన్నారు. 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్ ఎక్కువ రెవెన్యూకు సంబంధించి భూసమస్యలను కేసులు పరిష్కరించేందుకు తహశీల్దార్లు పనిచేయాలన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, లోక్ అదాలత్‌లో ఇచ్చిన తీర్పు సుప్రీంకోర్టులో ఇచ్చిన తీర్పుతో సమానమన్నారు. డిఆర్ఓ మాట్లాడుతూ తహశీల్దార్లు ప్రణాళిక ప్రకారంగా కేసులపరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న ప్రీలిటిగేషన్ కేసులు గుర్తించి కక్షదారులతో మాట్లాడాలని, లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కారం చేసుకోవడంతోపాటు కోర్టు ఫీజులు, సమయం ఆదా అవుతుందన్న సమాచారం కక్షదారులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జిపిలు, జిల్లాలోని మండల తహశీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌ను కాపాడుకోవాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య

ప్రజాశక్తి- యాదమరి:

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థలను పెట్టుబడిదారీ చేతుల్లోకి వెళ్లకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులదే అని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.చైతన్య అన్నారు. మంగళవారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టాంకర్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అన్సర్‌బాషా అధ్యక్షతన మంగళవారం 137వ మేడే సమావేశం జరిగింది. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య మాట్లాడుతూ ప్రపంచమంతా ఉవ్వెత్తున పోరాటఫలితంగా 8గంటల పని అమలులోకి వచ్చిందన్నారు. సీఈఓ ప్రధాన కార్యదర్శి కాంజీవరపు సురేంద్ర మాట్లాడుతూ పెట్టుబడిదారుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం సమరశీల పోరాటాలకు తలొగ్గిన పెట్టుబడిదారులు రోజుక 8 గంటల పని చట్టాన్ని తీసుకురాక తప్పలేదని చెప్పారు. ప్రస్తుతం కేంద్రంలోని మోడీప్రభుత్వం 8గంటల పనికి బదులు 12గంటల పని విధానాన్ని తీసుకుని రావడానికి తెచ్చిన చట్టాన్ని దేశవ్యాప్తంగా కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఉధృత్తంగా పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. ఐఓసిని ఆదానికి, అంబానీలకు లీజుకు ఇవ్వాలనే కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించి ఐఓసీని కాపాడుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి కాంజీవరం సురేంద్రన్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని చెప్పారు. యూనియన్ కార్యదర్శి కిరణ్ ఉపాధ్యక్షులు చంద్ర మోహన్‌రెడ్డి, రఫీ, అయ్యప్ప, రమేష్‌లతో బాటు డ్రైవర్లు, సీఐటీయూ మండల అధ్యక్షురాలు షకీలా, కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

13న జాతీయ లోక్‌అదాలత్

జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 13వ తేదీన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేద్దామని జిల్లా న్యాయ సేవా అధికారసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి ఛాంబర్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వివిధ రకాల 12,138 కేసులను గుర్తించడం జరిగిందన్నారు. అందులో 10,736 కేసులకు సంబంధించి నోటీసులు పంపడం జరిగిందన్నారు. జాతీయ లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారం కోసం 35 బెంచ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ, పోలీసు కార్మిక, పంచాయతీ, మున్సిపాలిటీ అన్ని విభాగాల వారు వారికి సబంధించి కేసులన్నింటినీ గుర్తించి జాతీయ లోక్‌అదాలత్‌లో పరిష్కరించే దిశగా తీసుకురావాలని అన్నారు. బీమా సంస్థలు ఇటీవల హబ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం వలన లోకల్‌గా ఉన్న బీమా సంస్థల అధికారులు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారని, హబ్‌కు సంబంధించిన అధికారుల స్పందించి జాతీయ లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారానికి సహకరించాలని అన్నారు.

చిత్తూరు జిల్లాలో మొదటిసారిగా ట్రిబుల్ సిసిసిఆర్ టీమ్స్ (సివిల్, క్రిమినల్, కాన్‌ఫ్లిక్ట్, రెజీవిలేషన్) టీమ్స్‌ను తయారు చేయడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాలో న్యాయ సేవలు విస్తతంగా ప్రచారం చేయడమే కాకుండా వివిధ అంశాలలో ఉన్నటువంటి కేసుల అన్నింటిని, కోర్టులో పడిన లిటిగేషన్ కేసులు కూడా జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించి, వాటినంటిని స్నేహపూర్వకంగా పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. 13న జరగబోయే జాతీయ లోక్‌అదాలత్‌లో మామూలు కేసులతోపాటుగా ఎల్ఆర్ఎటి (ల్యాండ్, రీఫార్మ్స్ అడ్మినిస్ట్రేషన్ ట్రిబనల్) లేబర్‌కోర్టులోనే కేసులు, పంచాయతీ, మున్సిపాలిటీల పరిధిలోని కేసులు, కన్స్యూమర్ ఫారంలో ఉన్న పర్మినెంట్‌గా ఉన్న కేసులను జాతీయ లోక్‌అదాలత్‌లో పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతంగా నిర్వహించి మరొక్క మారు మన రాష్ట్ర చిత్రపటంలో చిత్తూరు జిల్లాను మొదటి విభాగంలో ఉండేవిధంగా పోలీసు, రెవెన్యూ, కార్మిక, పంచాయతీ, మున్సిపల్‌శాఖల అధికారులు, బీమా సంస్థలు, కక్షదారులు న్యాయవాదులు అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

'ఉపాధి' లక్ష్యాలను అధిగమించండి

దళిత గిరిజన గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉపాధి హామీపనుల కల్పనలో దళిత, గిరిజన వాడల ప్రజలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని లక్ష్యాల ప్రకారం పనులను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డ్వామా పిడి గంగాభవాని, డీఆర్డీఏ పీడీ తులసి ఇతరఅధికారులతో సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయి అధికారులైన ఏపీడి, ఏపీఎం, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో లక్ష్యాలను పూర్తిచేయాలని, దళిత, గిరిజన గ్రామాలలో సమావేశాలు నిర్వహించి మరింత మందికి ఉపాధి హామీపథకం ద్వారా ఉపాధి కల్పన జరిగేలా చూడాలని, జిల్లాలో 13లక్షల పనిదినాలను తప్పనిసరిగా కల్పించాలని అన్నారు. ఉపాధి కల్పనలో ఆరు మండలాలు వెనకబడి ఉన్నాయని, ఈమాసంలో ఆలక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ఈసందర్భంగా లక్ష్యాలను పూర్తిచేసిన వారిని కలెక్టర్ అభినందించారు. ఉద్యానపంటలకు సంబంధించి ఉపాధి హామీ పనులు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, ఈపనులను ఈ మాసం నుంచి మొదలుపెట్టి పూర్తి చేసేలా చూడాలని అన్నారు. డిఆర్‌డిఏకి సంబంధించి ప్రతినెలా ప్రభుత్వం ద్వారా పంపిణీ అవుతున్న పించన్ల పంపిణీ కార్యక్రమం ఒకటి, రెండు రోజులలో పూర్తి చేసేలా కార్యాచరణ చేయాలని, ఇంకా ఏవైనా మిగిలి ఉంటే మూడవరోజున పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని తెలిపారు. రానున్న రోజులలో డివైస్ ద్వారా కాక ఫేషియల్ ఆథెంటికేషన్ ద్వారా పించన్ల పంపిణీ చేయాలని, అందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. చేయూత పథకంలో లబ్ధి పొందిన వారు తీసుకున్న సొమ్మును వినియోగించుకున్న తీరును పరిశీలించాలన్నారు. గహనిర్మాణాలకు సంబంధించి ఇంకా కొన్ని మండలాలలో మరింత ఎక్కువ మందికి రుణసౌకర్యం కల్పించి, గహనిర్మాణాలు వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం గహనిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోందని, మరింత ప్రణాళికాబద్దంగా వీలైనంత ఎక్కువ మందికి రుణాలు ఇచ్చి గహాలు నిర్మించుకునేలా కషి చేయాలన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారు

డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ఎస్ఆర్‌పురంలో..

నగరిలో..

ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమఫలాలే జగనన్న ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పట్టడం శుభపరిణామమని, మండలంలోని కటికపల్లి గ్రామ పంచాయతీలోని రామకష్ణాపురం, కనికాపురం, శివగంగాపురం, కటికపల్లి, ఒడ్డుపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి, స్థానిక సర్పంచ్ మార్కొండయ్య, వైస్ ఎంపీపీ గీతచంద్రయ్య నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పట్ల ప్రజాదరణ చూస్తుంటే రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా 175 అసెంబ్లీ స్థానాలకు 175 స్థానాలు వైసీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, కటికపల్లి మాజీ సర్పంచ్ మణి, మండలపార్టీ అధ్యక్షులు మణి, తహశీల్దార్ లోకనాథ పిల్లై, ఎంపీడీఓ కష్ణయ్య, ఏఈ శ్రీధర్ కాపు సంఘం అధ్యక్షుడు విజయబాబు, జనార్ధన్ పాల్గొన్నారు.

పలమనేరు: మున్సిపల్ పరిధిలోని 6వార్డు, అగరబత్తి కాలనీ, గొబ్బిళ్లకోటూరు, గంటావూరు బిసి.కాలనీలో ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికలలో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పవిత్ర మురళీకష్ణ, వైసిపి పట్టణ కన్వీనర్ ఎస్‌కెఎస్ జాఫర్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్‌లు చాన్మా కమాల్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

నగరి: మున్సిపల్ పరిధి రామ్‌నగర్ ఏ,బీ,సీ ప్రాంతాల్లో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించిన మంత్రి ఆర్కేరోజాకు ప్రతి గడపలో ఘనస్వాగతం లభించింది. ప్రతి గడపకు వెళ్లిన మంత్రి పథకాలు అందడంలో ఏవైనా ఉన్నాయా అంటూ ఆరాతీశారు. వారు సూచించిన సమస్యలకు సంబంధిత అధికారుల ద్వారా పరిష్కార మార్గం చూపారు. మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌ఛైర్మన్ బాలన్, కౌన్సిలర్లు బిలాల్, భూపాలన్, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, నాయకులు జైలాబ్దీన్, ముబారక్, ఎన్‌సీ ఆనందకుమార్, మురుగ, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.


పలమనేరులో..

16 మంది కూలీల అరెస్టు

160 కేజీల ఎర్ర చందనం స్వాధీనం

ఎర్రచదనం కూలీల అరెస్టును చూపుతున్న అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లాలో మంగళవారం మూడు ప్రాంతాల్లో పోలీసుల దాడుల్లో 16మంది ఎర్రకూలీలను అదుపులోకి తీసుకోవడంతో పాటు సుమారు 40 లక్షల విలువ చేసే 160 కేజీల 12 ఎర్రచదనం దుంగలు మూడు వాహనాలను స్వాదీనం చేసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి తెలిపారు. పట్టుబడ్డ నిందితుల్లో నలుగురు చిత్తూరుకు చెందిన వారు కాగా మిగిలిన వారు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారని పట్టబడ్డ నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు తమిళనాడు, చిత్తూరు చెందిన ప్రధాన స్మగర్ల అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమరవాణాపై దృష్టి సారించిన పోలీసులు జిల్లావ్యాప్తంగా ఎర్రచదనం కూలీలు, స్మగర్లపై నిఘా ఉంచారని ఈ మేరకు జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా సరిహద్దు రాష్ట్రాల చెక్‌పోస్టులో నిఘా పెంచారన్నారు. మరోవైపు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడ్డంతో తమిళనాడు, కర్నాటక సరిహద్దు చెక్‌పోస్టులో భద్రత పెంచారని, ఈ మేరకు పోలీసులకు అందిన సమాచారం మేరకు మంగళవారం చెన్నై- బెంగుళూరు రోడ్డు ఎంసిఆర్ క్రాస్ వద్ద ఉదయం ఆరు గంటల సమయంలో చిత్తూరు వెస్ట్ సీఐ భాస్కర్, గుడిపాల ఎస్ఐ రాజశేఖర్ పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా అటువైపు అనుమానస్పందం వచ్చిన టవేరా వాహనాన్ని అపి తనిఖీ చేశారని తెలిపారు. అందులో ఎర్రచందనం దుంగలతో పాటు ఐదుగురు కూలీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, అదే సమయంలో వెనుకవైపు నుండీ వస్తున్న టయోటో ఇండియోస్ కారును ఆపి తనిఖీ చేయగా ఇందులో ఐదుగురు ఎర్రకూలీలతో పాటు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. చిత్తూరు- కడప రోడ్డులో పూతలపట్టు ఎస్ఐ శ్రీహరిప్రసాద్ వాహన తనిఖీలో 57 కేజీల ఎర్రచదనంతో పాటు ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో చిత్తూరు డిఎస్‌పి శ్రీనివాసమూర్తి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్‌లో నిరుద్యోగులకు ఉపాధి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తిచేసిన నిరుద్యోగులకు దేశవిదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు బ్లూమ్స్ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ తెలిపింది. హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తిచేసిన తరువాత టూరిజం అనుబంధసంస్థలతో పాటు ఎయిలైన్స్, రైల్వే, షిపింగ్, ఇండస్ట్రీయల్‌లో మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. 1994లో బ్లూమ్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ స్థాపించిన సంస్థలో వేలాదిమంది విద్యార్థులు విదేశాల్లో, మన దేశంలో వివిధ హోదాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. బ్యామ్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు, టెన్త్, ఇంటర్, తరువాత అతితక్కువ ఫీజుతో విద్యార్థులకు 2023-24 సంవత్సరానికి అడ్మిషన్స్ ప్రారంభించారని తెలిపారు. దీనితో పాటు పదో తరగతి పాసైన విద్యార్థులకు డిప్లామా, డిగ్రీ పోయిన విద్యార్థులకు, పీజీ, డిప్లామా కోర్సులు కూడా అందిస్తున్నారని, ఉస్మానియా యూనివర్శిటి అనుబంధంగా, జేఎన్‌టి అనుబంధంతో నడుస్తోందని పేర్కొన్నారు. చదువుతో పాటు ఉద్యోగం పొందేందుకు హోటల్ మేనేజ్‌మెంట్ చక్కటి అవకాశం బ్లూమ్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో బ్యాచిలర్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, క్యాటరింగ్ టెక్నాలజీ, డిప్లామా ఇన్ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభమైయ్యాయి, వివరాల కోసం 7337228820, 9966742488 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని యాజమాన్యం కోరింది.

మాతా శిశు మరణాలను తగ్గించాలి

జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి రవిరాజు

ప్రజాశక్తి-యాదమరి: మాతా శిశుమరణాలు తగ్గించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎంఎల్‌హెచ్‌పిలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు సుస్థిర అభివద్ధి లక్ష్యా లు అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, కిశోర బాలికలు బరువు, ఎత్తు తక్కువగా ఉన్న బాల బాలికలకు ఎలాంటి వైద్య సేవలు అందించాలన్న అంశంపై సుదీర్ఘంగా వివరించారు. ప్రధానంగా గర్భిణులు గర్భం దాల్చిన నుంచి కాన్పు అయ్యేంతవరకు అందించే సేవలను ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ రాకుండా 19 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు వివాహం చేసుకుంటే వారికి త్వరితగతిన గర్భం దాల్చకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఒకవేళ వారు

గర్భం దాల్చితే అలాంటి వారికి ఎలాంటి వైద్య సేవలు అందించాలన్న విషయాలను డిఐఒ వివరించారు. సమావేశంలో పీహెచ్‌సీ డాక్టర్ అనిల్ కుమార్, వైద్యాధికారి సురేఖ, సిహెచ్‌ఒ లక్ష్మీనారాయణ, సబ్ యూనిట్ ఆఫీసర్ పీర్ సాహెబ్, ఎల్ సూపర్‌వైజర్ నిర్మలమ్మ, సురేందర్ రెడ్డి, ఎంఎల్‌పిహెచ్‌ఒలు, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మాతా శిశుమరణాలు తగ్గించాలని ప్రాథమిక వైద్యులు లోహిత్ చెంగల్ రాయులు అన్నారు. మంగళవారం నెల వారీ ఆశా డే సమావేశం తుంబకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు చెంగల్ రాయులు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో వైద్యులు రమేష్, సిహెచ్‌ఒ షమీం, డిపిఎంఒ మణి, ఎంపిహెచ్‌ఒ బహస్పతి, రమేష్ బాబు, ఆరోగ్య సూపర్‌వైజర్ భగవద్గీత, సుమతి మండల పర్యవేక్షకులు హరికష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రవిచంద్ర యాదవ్‌కు సన్మానం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: నెల్లూరు జిల్లాకు చెందిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌ను గంగాధర నెల్లూరు మండలం నెల్లేపల్లెకు చెందిన టిడిపి యాదవ సాధికార కమిటీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి నెల్లూరులో బీద రవిచంద్ర యాదవ్‌కు శాలువాకప్పి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో కార్వేటినగరం మండల టిడిపి అధ్యక్షుడు చెంగల్ రాయ యాదవ్, గంగాధర నెల్లూరు మండలానికి చెందిన వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఐదో రోజుకి చేరిన సమ్మె

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయ పొరుగు సేవల సిబ్బంది సమ్మె మంగళవారం 5వ రోజుకు చేరుకుంది. వివిధ పార్టీల తరపున ప్రజాసంఘాలు వచ్చి తమ మద్దతును తెలియజేస్తూ పార్టీలకతీతంగా శ్రమించి పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను వెంటనే తీర్చాలని, వివిధ పార్టీ ప్రముఖుల నాయకులు ఉద్యోగుల సభాస్థలం నుంచి విశ్వవిద్యాలయ అధికారుల కైతేనేమి పాలకపక్షానికి సమస్యలను వెంటనే తీర్చాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ ఉద్యోగులు అందరూ మమ్మల్ని రాజకీయాలకు అతీతంగా చూస్తూ, ఉద్యోగ భద్రత కల్పిస్తూ న్యాయం చేయమని కోరుతున్నామని మంగళవారం విశ్వవిద్యాలయం అధికారుల పక్షాన డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య లోకనాథ్, ఆచార్య డి శ్రీనివాస్ కుమార్, ఇంజినీర్ అనిల్ కుమార్ రెడ్డి, డియర్ మాధవనాయుడు వచ్చి త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమ్మెకు ఎంఎస్‌పి రవి నాయక్ సంఘీభావం తెలిపారు.

భక్తాంజనేయ స్వామికి అభిషేక పూజలు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని వేపంజేరి గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ కోనేటి వద్ద గల భక్తాంజనేయ స్వామికి అభిషేకం పూజలు వైభవంగా నిర్వహించారు. ప్రధాన ఆల యంలో స్వామి అమ్మవార్లను మంగళవారం ఉదయం సుప్రభాత సేవతో మేలుకొల్పి ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం భక్తాం జనేయ స్వామి విగ్రహానికి పంచామతంతో అభిషేకం చేశారు. స్వామివారికి ప్రత్యేకించి తమలపాకు మాల, పూల మాలలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ వెంకటేష్ రెడ్డి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా గంగ జాతర ప్రారంభం

ప్రజాశక్తి-యాదమరి: మండల కేంద్రంలో రెండు రోజులపాటు గంగ జాతరను ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం గంగమ్మ శిరస్సును ప్రతిష్ఠించారు. దీంతో స్థానిక ప్రజలు కోలాహలంగా అమ్మవారికి మంగళ వాయిద్యాలు, బాజా భజంత్రీలతో ఊరేగింపుగా వెళ్లి, భారీ పుష్ప గజమాలతో అలంకరించారు. యాదమరి పరిసర గ్రామస్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, అంబలిపోసి నైవేద్యం పెట్టి, భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. గంగ జాతర రెండు రోజుల తర్వాత ఓం శక్తి భక్తుల విన్యాసాలతో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి బుధవారం రాత్రి నిమజ్జనం చేస్తారు.

వైభవంగా శ్రీ కోనేటిరాయుని కల్యాణం

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని శ్రీ కోనేటిరాయ స్వామివారి కల్యాణం టిటిడి డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ ముని చెంగల్‌రాయులు ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై శ్రీదేవి, భూదేవి సమేత కోనేటి రాయుడు కొలువు తీరి కల్యాణ కతువులను నిర్వహించారు. అనంతరం కంకణధారణ సమర్పణ, మాంగల్య పూజ, యజ్ఞోపవేత సమర్పణ చేసి మాంగల్య ధారణ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి దర్శనం చేసుకున్నారు.

అర్జునుడు తపస్మాను ఘట్టం

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలో నెలకొని ఉన్న ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో మంగళవారం మహాభారతంలో భాగంగా అర్జునుడు తపస్మాను ఎక్కుట ఘట్టాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సన్నివేశాన్ని చూడడానికి మండలంలోని భక్తాదులు, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా రోజూ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

గజవాహనంపై ఊరేగిన వాసవి మాత

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన రామసముద్రం బజారు వీధి లోని కన్యకా పరమేశ్వరి ఆలయంలోని వాసవి మాత ఉత్సవ విగ్రహన్ని మంగళవారం గజ వాహనంపై ఊరేగించారు. ఆర్యవైశ్య, యువజన సంఘాల ఆధ్వర్యంలో అమ్మవారి ఊరేగింపు పురవీధులలో నిర్వహించగా కోలాటం, భజనలు వాహనం ముందు సాగుతుండగా భక్తుల కోలాహలం నడుమ అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపును నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నరసింహులు, యువజన సంఘం సభ్యులు కె మురళి, అనంత, నాగేంద్ర, రత్నయ్య, సత్యనారాయణ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్-ఎ ప్లస్ గుర్తింపు

ప్రజాశక్తి-నగరి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నేషనల్ అస్సెస్‌మెంట్, అక్రెడిటేషన్ కౌన్సిలర్ (నాక్) ఎ ప్లస్ గుర్తిం పును ఇచ్చింది. బెంగుళూరులోని నాక్ సంస్థ ప్రధాన కార్యాలయం సోమవారం సాయంత్రం ఈ విషయాన్ని ప్రకటించిందని ప్రిన్సిపల్ వేణుగోపాల్ మంగలవారం తెలిపారు. జిల్లాలోని ఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఇప్పటివరకు ఎ ప్లస్ గుర్తింపు లభించలేదని, ఆ గుర్తింపు నగరి ప్రభుత్వ డిగ్రీకళాశాలకు లభించిందన్నారు. రాష్ట్రంలోని 166 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో రాజమండ్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాత్రమే ఎ ప్లస్ గుర్తింపు కలిగి ఉండేదని ప్రస్తుతం నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎ ప్లస్ సాధించిన రెండవ కళాశాలగా స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. అందరి సహకారంతోనే ఇది సాధ్యమైందని అధ్యాపకులు, బోధనేతర సిబ్బందిని ఆయన సత్కరించారు.

విలువలతో వ్యక్తిత్వ వికాసం

ప్రజాశక్తి-పలమనేరు: విలువలు నేర్చుకుని పాటించడంతో వ్యక్తిత్వం వికసిస్తుందని తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు మంగళవారం అన్నారు. నైతిక విలువలపై కళామందిరంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విలువలులేని చదువు ఉప్పులేని వంటతో సమానమన్నారు. అందుకే కళామందిరంలో కథలు, పద్యాలు, సూక్తులు, సామెతలు మొదలైన వాటితో విలువలు నేర్పే ప్రయత్నం చేస్తున్నామన్నారు. శిక్షకులుగా జొన్నవిత్తుల కంచుగుంటన మూర్తి, పుష్ప, గురుమూర్తి, సుదర్శనాచారి, చంద్రశేఖరం, శ్రీపురం శీతారామయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జీతాలు పెంచాలని పంచాయతీ కార్మికుల విన్నపం

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సదుం పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ఇస్తున్న నెలవారి జీతం చాలడం లేదంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవ చూపి తమకు జీతాలు పెంచాలని పంచాయతీ కార్మికులు మంగళవారం విన్నవించారు. పంచాయతీ కార్యాలయంలో రెగ్యులర్‌గా 18 మంది, పార్ట్ టైం, స్వచ్ఛంద కార్మికులుగా 8 మంది గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, అయితే ప్రస్తుతం ఇస్తున్న జీతం కుటుంబ పోషణకు, పిల్లల చదువులకు సరిపోవడంలేదని మరింత జీతం పెంచి తమను ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ వైసీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, మండల అంబేద్కర్ యువజన వైసీపీ అధ్యక్షులు సీతాపతి, రాజేష్, కుమార్, మాధవయ్య, జయచంద్ర, సుబ్రహ్మణ్యం, శాంతమ్మ పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్ట్

ప్రజాశక్తి-పూతలపట్టు: మండలంలోని ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని పూతలపట్టు పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి పంచలోహ విగ్రహాలు, వెండి, రాగి, పలు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. పూతలపట్టు కేంద్రంలో పలు గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో ఇటీవల స్వామి విగ్రహాలను, వస్తువులను చోరీ చేశారు. జిల్లా ఉన్నత అధికారి ఆదేశాల మేరకు పూతలపట్టు ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందం నమోదు చేసి విచారణ చేపట్టారు. సందర్భంగా పులిచెర్ల మండలానికి చెందిన శేఖర్ (36), కార్వేటినగరం మండలానికి చెందిన సుబ్రహ్మణ్యం (40) లను అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. దీంతో పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకుని వారి నుంచి రూ.3 లక్షల విలువైన రాగి, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకుని, దొంగలను రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

బాలికపై లైంగిక వేధింపుల కేసులో...

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఆవులపల్లి పంచాయతీ మఠం వడ్డిపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటనలో సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్రమణి అనే ముద్దాయిని గురువారం ఆవులపల్లె బస్టాండ్ వద్ద ఉన్నాడన్న సమాచారం మేరకు ఎస్సై మారుతి తన సిబ్బందితో వెళ్లి ముద్దాయిని అరెస్టు చేసి, రిమాండ్ నిమిత్తం పుంగునూరు కోర్టుకు తరలించినట్టు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు.. పలమనేరు టు కుప్పం జాతీయ రహదారిలో బైరెడ్డిపల్లి సమీపాన హాయ్ మాత గుడి పక్కన గల క్రాస్ వద్ద సోమవారం రాత్రి బైరెడ్డిపల్లి దుకాణంలో పనిచేస్తున్న తీర్థం గ్రామానికి చెందిన హరీష్ స్వగ్రామానికి వెళ్తుండగా వెనకవైపు నుంచి వస్తున్న గుంతకూరపల్లి గ్రామానికి చెందిన బాలచంద్ర పెద్ద డ్యాం వద్ద వారి వ్యవసాయం పొలం వద్దకు వెళ్లేందుకు అధికమద్యం సేవించి వెళుతుండగా ముందర వెళుతున్న వాహనాన్ని ఢీకొన్నాడు. ఈ ఘటనలో బాలచంద్రాకు తలకు బలమైన గాయాలయ్యాయి. హరీష్ శరీరానికి బలమైన గాయాలు తగలడంతో హుటాహుటిన స్థానికులు బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చగా వైద్యులు పరిశీలించి మెరుగైన చికిత్సకు రెఫర్ చేయగా బాలచంద్రాన్ని కుప్పం పిఇస్ హాస్పిటల్ తరలించారు. కోమాలో ఉన్నట్లు తెలిపారు. హరీష్ పలమనేరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంతునట్లు స్థానికులు తెలియపరిచారు.

గ్రామ సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని కొత్తపల్లి గ్రామ సచివాలయాన్ని చిత్తూరు జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని అభివద్ధి పథకాలు, స్కీంలు, లబ్ధిదారుల జాబితా తెలిపే డిస్ప్లే బోర్డులను, పలు రిజిస్టర్లు, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం జడ్పీ సీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి సచివాలయ సిబ్బంది యూనిఫారం తప్పక ధరించి, విధులకు నిర్ణీత వేళల్లో తప్పక హాజరు కావాలని సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ క్యాంప్ వివరాలను మూవ్‌మెంట్ రిజిస్టర్ నందు నమోదు చేసి, పలు రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని గ్రామ సచివాలయ సిబ్బందికి తెలిపారు. రానున్న వేసవిని దష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి నివారణకు తగుచర్యలు చేపట్టాలని, వైఎస్సార్ గహ నిర్మాణ పథకంలో మరింత ప్రగతిని పెంచి, పెండింగ్‌లో వున్న గహ నిర్మాణ పనులను పూర్తి చేసి వెంటనే వాటిని అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-సోమల: నియోజకవర్గ కేంద్రమైన పుంగనూరు కోర్టులో ఈ నెల 13వ తేదీ జరగనున్న లోక్ అదాలత్‌ను మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సివిల్, క్రిమినల్ కేసులు ఏవైనా ఉంటే ఈ లోక్ అదాలత్‌లో హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని పోలీసులు తెలిపారు.

చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: టీడీపీ నేత చంద్రబాబు నాయుడు సీఎం అయితేనే రాష్ట్ర అభివద్ధి అవుతుందని టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి, వెదురుకుప్పం క్లస్టర్ ఇన్‌చార్జ్ పి.మోహన్ మురళి అన్నారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని పాతగుంట వినాయక గుడిలో పూజ చేసి మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ మురళి మాట్లాడుతూ ప్రజలు జగన్ పాలన పోయి చంద్రబాబు పాలన రావాలని కోరుకుంటున్నారన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకొని వారి అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్లు చంద్రబాబురెడ్డి, షణ్ముగరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మునికష్ణారెడ్డి, నియోజకవర్గ రైతు ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ మహిళ ఉపాధ్యక్షురాలు చిట్టెమ్మ, ప్రసాద్ నాయుడు, దేవేందర్ రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన దాసర్లపల్లి గ్రామంలో కర్ణాటక, ఆంధ్ర పోలీసులతో సీఐ అశోక్ కుమార్, ఎస్సై వెంకట నరసింహులు దాసర్లపల్లి గ్రామం చేరుకొని చెక్‌పోస్ట్‌లోని సిబ్బందికి కర్ణాటక ఎన్నికల సందర్భంగా అలర్ట్‌గా ఉండాలని మంగళవారం సూచించారు. అంతేకాకుండా వాహనాల్లో డబ్బులు, మద్యం తరలింపు చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం సీఐ, ఎస్సై మద్యం, డబ్బు తరలించే వాళ్లను గుర్తించే విధంగా అక్కడున్న సెక్యూరిటీలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సిఐ, ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో, గ్రామాల్లో కొత్తగా వచ్చిన వ్యక్తులను గుర్తించి వారి సమాచారం మాకు తెలియపరచాలని ఆదేశించారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ పిసి రాయులు బట్టలు పంపిణీ చేశారు. అలాగే ఈఎస్ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్, ప్రముఖసామాజిక వైద్యశాస్త్ర నిపుణులు డాక్టర్ రెడ్డప్ప ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్, డాక్టర్ వైయస్సార్ ప్రజాప్రస్థానం సేవ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయులు వారి ట్రస్టు ద్వారా వితరణ చేసిన దుస్తులను 200 మంది కార్మికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి, హ్యూమన్ రైట్స్ జిల్లా సభ్యులు ఏ.పుష్పలత, బండి మధుసూదనరెడ్డి, యు.కష్ణమూర్తి, పేరూరు సుధాకర్ రెడ్డి, ఈఎస్ఐ హాస్పిటల్ వైద్యసిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, కార్మికులు పాల్గొన్నారు.

దహన క్రియలకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలానికి చెందిన తెలుగుదేశం అభిమాని తిమ్మాజి అనారోగ్యంతో సోమవారం రాత్రి మతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన అంత్యక్రియలకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.

ప్రాణం తీసిన అక్రమ సంబంధం

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: భార్య మరో వ్యక్తితో అక్రమ సంబంధంలో ఉందని భర్త యువకుడిని హత్య చేసిన ఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు పలమనేరు మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన మహేంద్ర అదే ప్రాంతంలో నివసిస్తున్న నవీన్ భార్య కీర్తన తో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. మహేంద్రకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బోకుల వ్యాపారం చేస్తున్న మహేంద్ర, కీర్తనతో కలిసి మండలంలోని ఓ చర్చి దగ్గర నిద్రిస్తూ ఉండగా ఈ విషయం తెలుసుకున్న కీర్తన భర్త నవీన్, మరిది సూర్యతో కలిసి మహేంద్ర, కీర్తనలపై దాడి చేశారు. ఈ దాడిలో గాయపడ్డ కీర్తన, మహేంద్రలను చిత్తూరు ఆసుపత్రికి తరలించారు. మహేంద్ర చికిత్స పొందుతూ మత్యువాత పడ్డారు. మతుడు పలమనేరు ఇందిరమ్మ కాలనీకి చెందిన మహేంద్ర (32)గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న కార్వేటి నగరం సిఐ చంద్రశేఖర్ ఎస్ఆర్ పురం ఎస్సై షేక్షావలి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడు మహేంద్ర

IN THE COURT OF THE SUBORDINATE JUDGE, GUDIYATHAM,
Vellore Dist
M.C.O.P.No. 50 of 2021

Anandan ...Petitioner
Vs
1.Parthiban,
2.Raghupathi
3.Kannan,
4.The Oriental Insurance Company
5.Ramineni Srinivasan
6.The New India Assurance Company
...Respondents

NOTICE TO THE 5TH RESPONDENT

To
R5. RAMINENI SRIDEVI, aged not known, W/o Srinivasa Rao, No.H.No.6-187/2, Seethrapuram Jaggayyapeta, Jaggayyapeta,AP

Take notice that the above petition has filed against you by claiming compensation for the Accident Claim of Anandan in a motor accident. The same is posed to 15.06.2023 for your appearance. If you have got any objections you may either appear in person or through your advocate on the aforesaid date at 10.00 a.m, failing which the matter will be decided ex-parte against you.

Sd/- K.LOGANATHAN, M.Com.,B.L.,
Advocate,Gudiyatham,
Vellore District

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE OF CHITTOOR
EA NO. 39 of 2022
O.E.P.No. 8 of 2022
O.S.No. 19 of 2013

Between :
N.Gantlamma & 6 others
...Petitioner/Decree Holders/Plaintiffs
And:
N.Muninarayana Reddy(died) and 25 others
...Judgement Debtors/Defendants

NOTICE TO JUDGEMENT DEBTOR NO.31 & 32

To
31.E.M.Venkatarama Reddy
S/o Late Narayana Reddy
32.E.M.Subash Reddy
S/o Late Narayana Reddy
No.s 31 & 32 are residing at Athikuppam Village, Ramakuppam Post and Mandal, Chittoor District-517401

Sir, Please take notice that in the above Petition **UNDER SEC. 50 OF C.P.C** for death of 5th Judgement debtor Y.Parvathamma in the above E.P for recognizing you and other LRs and posted to **20-06-2023** for your appearance. If you do not appear on the above date at **10.30 A.M** either in person or through an advocate, the matter will bed decided exparte.

Sd/- **V.RAMANARAYANA REDDY**
Advocate for the Decree Holders
Place : Chittoor Date: 28-04-2023

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE OF CHITTOOR
O.E.P.No. 8 of 2022
O.S.No. 19 of 2013

Between :
N.Gantlamma & 6 others
...Decree Holders/Plaintiffs
And:
N.Muninarayana Reddy(died) and 25 others
...Judgement Debtors/Defendants

NOTICE TO JUDGEMENT DEBTOR NO.8 & 9

To
R8.N.Chandrasekhar Reddy
S/o Ramana Reddy,
R9.N.Hamsaveni
D/o Ramana Reddy
Both are residing at Padigala Kuppam Village, Kongatam Post, V.Kota Mandal, Chittoor District

Sir/Madam,Sir, Please take notice that in the above E.P Under order 21 Rule 35 of C.P.C for delivery of the E.P.schedule mentioned property as per the terms of the final decree and posted to 20-06-2023 for your appearance. If you do not appear on the above date at 10-30 A.M either in person or through an advcoate, the matter will be decided exparte.

Sd/- **V.RAMANARAYANA REDDY**
Advocate for the Decree Holders
Place : Chittoor Date: 28-04-2023

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE OF CHITTOOR
O.E.P.No. 09 of 2022
O.S.No. 19 of 2013

Between :
Smt N.Lakshmamma & 4 others
......Decree Holders/Defendants No.22 to 26
And:
Smt N.Gantlamma & others
....Judgement Debtors/Plaintiffs and Defendants

NOTICE TO JUDGEMENT DEBTOR.11

To
11. N.SRINIVASULU REDDY
S/o Rami Reddy,
residing at Padigala Kuppam Village, Kongatam Post,V.Kota Mandal, Chittoor District

Sir, Please take notice that in the above E.P Under order 21 Rule 35 of C.P.C for delivery of the E.P.schedule mentioned property as per the terms of the final decree and posted to **20-06-2023** for your appearance. If you do not appear on the above date at **10-30 A.M** either in person or through an advcoate, the matter will be decided exparte.

Sd/- **SMT A.SWATHI**
Advocate for the Decree Holders
Place : Chittoor Date: 28-04-2023

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE OF CHITTOOR
E.A.No. 40 of 2022
O.E.P.No. 09 of 2022
O.S.No. 19 of 2013

Between :
Smt N.Lakshmamma & 4 others
...Petitioner/Decree Holders/ Defendants 22 to 26
And:
Smt N.Gantlamma & others
....Respondents/Judgement Debtors/Plaintiffs & Defendants

NOTICE TO RESPONDENT/JUDGEMENT DEBTOR NO.33

To
33. E.M.VENKATARAMA REDDY
S/o Late Narayana Reddy,
residing at Athikuppam Village,
Ramakuppam Post and Mandal,
Chittoor District-517 401

Madam, Please take notice that in the above Petition UNDER SEC. 50 OF C.P.C for death of 12th Judgement debtor Y.Parvathamma in the above E.P for recognizing you and other LRs and posted to **20-06-2023** for your appearance. If you do not appear on the above date at **10.30 A.M** either in person or through an advocate, the matter will be decided exparte.

Sd/- **SMT A. SWATHI**
Advocate for the Decree Holders
Place : Chittoor Date: 28-04-2023

In The Court of the X Additional District Judge: Tirupati
E.P.No.95/2021, A.R.C.No.27/2018

M/s Shriram City Union Finance Limited, Puttur, Rep. by its GPA holder ...Decree Holder
V/s
C.G.Somu and 2 Others ..Judgment Debtors

RULE 54 NOTICE TO J.DR NO.1 AND 2

JDR1: C.G.Somu S/o C.K.Godavari, Hindu aged about 41 years, Residing at: D.No.3-4, M.G.Road, Ekambara Kuppam, Nagiri (M), Chittoor Dist.,
JDR2: C.G. Prameela W/o C.K. Godavari, Hindu, Aged about 59 years, Residing at D.No.3-4, M.G.Road, Ekambara Kuppam, Nagiri (M), Chittoor Dist.,

Whereas the decree holder has filed the above E.P. against your for realization of Award amount by way of attchment of E.P. Schedule property. The above E.P. is posted to **12.05.2023** for your appearance, hence you may appear before the aforesaid Court on the above Said date at 10.30 A.M., either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided ex-parte.

G.V.SUBBAIAH
Advocate for D.Hr. Tirupati. Cell No. 9440202564